# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 29 అక్టోబర్ 2022 పేజీలు : 04


# రైతు ప్రయోజనకారి ఈ క్రాప్ బుకింగ్

-జిల్లాలో 8 లక్షల ఎకరాలకుపైగా ఈక్రాప్ బుకింగ్ నమోదు

-7,86,580 ఎకరాలకు ఈకెవైసి పూర్తి

- ఈ నెల 28 నుంచి 31వ తేది వరకు నమోదైన వారి పేర్లు ఆర్‌బికెలో ప్రదర్శన

- ఈ క్రాప్ వివరాలను రైతులు సరిచూసుకోవాలి : జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్




పుట్టపర్తి మండలంలో ఈ క్రాప్ బుకింగ్‌ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ (ఫైల్) ,నారాయణస్వామి, గోకులం రోడ్డు, పుట్టపర్తి (మండ), శ్రీసత్యసాయి జిల్లా

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చి రైతులకు ఎన్నో విధాలా మేలు చేస్తున్నాయి. ఇందులోభాగంగా ఆరు కాలం కష్టపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు మేలు చేసేందు కోసం తీసుకొచ్చిన ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను రైతు భరోసా, పిఎం కిసాన్, ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, కరువు, ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో పంట నష్ట పరిహారం మంజూరు తదితర ప్రయోజనాలను రైతులకు అందించేందుకు ఎంతో కీలకంగా మారింది. రైతులకు ఎంతో ప్రయోజనకారిగా మారిన ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ, ఈ కెవైసిపై శుక్రవారం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరాలను ఒక ప్రకటనలో తెలియజేశారు.

**జిల్లాలో 8,07038 ఎకరాలను ఈ క్రాప్‌లో నమోదు : జిల్లా కలెక్టర్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో 2022 ఖరీఫ్‌లో 3,01,630 మంది రైతులకు చెందిన 8,07,038 ఎకరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే 2,63,797 మంది రైతులకు చెందిన 7,86,580 ఎకరాలకు అనగా 97 శాతం ఈకెవైసి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ, ఈకెవైసి రైతులకు ఎంతో ప్రయోజనకారి అన్నారు.

**ఈ నెల 28 నుంచి 31 వరకు ఈకెవైసి నమోదైన రైతుల జాబితాను ఆర్‌బికెలలో ప్రదర్శన :** ఈ నెల 28 నుంచి 31వ తేది వరకు ఈకెవైసి నమోదు చేసిన సాగుదారుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాలోల ప్రదర్శిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతు పేరు, సర్వే నెంబర్, విస్తీర్ణం, పంట వివరాలకు సంబంధించి రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లైతే రైతు భరోసా కేంద్రాల్లో తెలియజేయవచ్చని కలెక్టర సూశించారు.

**ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ ఎంతో ఉపయోగకరంగా ఉంది : నారాయణస్వామి, గోకులం రోడ్డు, పుట్టపర్తి (మండ), శ్రీసత్యసాయి జిల్లా :** ముఖ్యమంత్రి రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ ఎంతో ఉపయోగకరంగాఉంది. రైతు భరోసా, పిఎం కిసాన్, ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాల, కరువు ప్రకృతి విపత్తు సంభవించిన సమయాల్లో పంట నష్ట పరిహారం మంజూరు తదితర ప్రయోజనాలను అందించేందు కోసం ఈ క్రాప్ బుకింగ్ ఎంతగానో ఉపయోగపడుతోంది. గతంలో పంట నష్టపోయిన సమయంలో అర్హులైన రైతులకు పంట నష్ట పరిహారం అందించడం జరిగంది. రైతుల మేలు కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# తాఖీదులతోనే తతంగం ముగిస్తారా..!

- రూ. కోట్ల గ్రామ కంఠాలపై కబ్జా కత్తి

- పంచాయతీ స్థలాల్లో దర్జాగా పాగా..




రాయలచెరువులో ఆక్రమణలకు నిదర్శనం ఈ సర్వే చిత్రం

**యాడికి, ప్రభాతవార్త:**

పలుకుబడి ఉంది కదా ప్రశ్నించేదెవరనే అహంకారంతో కొందరు చోటా నాయకులు గ్రామకంతాలపై కబ్జాకత్తిని ప్రయోగిస్తున్నారు. మండల పరిధిలోని రాయలచెరువులోని విలువైన స్థలాల్లో పాగా వేసి శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నా నిలువరించాల్సిన అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్నారు. ఈ ఆక్రమణలపై జనాల్లో చర్చ జరిగినప్పుడు మాత్రం అధికారులు తాఖీదులు ఇచ్చి తతంగాన్ని ముగించేస్తున్నారు. రాయలచెరువు బస్టాండు ప్రాంతంలో ఒక సెంటు స్థలం విలువ సుమారు రూ. 20 లక్షలు పలుకుతోంది. గతంలో గ్రామకంతాల్లో నివేశన స్థలాలకు అనుమతి పొందినట్లున్న పత్రాలను అడ్డుపెట్టుకొని వాణిజ్య స్థావరాలు ఏర్పరచుకొని కొందరు వీధి నాయకులు నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ స్థలాల్లో రూ. లక్షలు దండుకుంటున్నారు. మరి కొందరు చోటా నాయకులు గ్రామ కంతాల పక్కన ఉన్న పట్టా స్థలాలను కొనుగోలు చేసి గ్రామ కంతాలను స్వాహా చేస్తున్నారు. ఈ తతంగమంతా తమ కళ్లెదుటే జరుగుతున్నా గ్రామస్థులు గుడ్లప్పగించి చూడాల్సి వస్తోంది. విలువైన గ్రామ కంతాలను కాపాడాల్సిన పంచాయతీ పాలకులు, అధికారులు మనం ఉండేది కొద్ది రోజులే కదా మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు దారితీస్తోంది.

ఎమ్మెల్యే పెద్దారెడ్డి గ్రామంలో ఎనిమిది చోట్ల ఉన్న గ్రామ కంతాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పలు అక్రమాలు బయటికి వస్తున్నాయి. ఓ మాజీ ప్రజా ప్రతినిధి తన గృహనిర్మాణంతో పాటు గ్రామ కంతంలోని రూ. 1 కోటి విలువైన 5 సెంట్ల స్థలాన్ని ఆక్రమించినట్లు సర్వే అధికారులే చెబుతున్నారు.

దీనికి సంబంధించి అధికారులు గ్రామ కంతాలను ఆక్రమించినవారికి ఇటీవల మరోసారి తాఖీదులివ్వడం, నివేశన స్థలంలో దుకాణాల ఏర్పాటును కూడా పంచాయతీ అధికారులు తాత్కాలికంగా అడ్డుకోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. రూ. కోట్ల విలువైన గ్రామ కంతాలపై వేలాడుతున్న కబ్జాకత్తులను అధికారులు ఏ మేరకు తొలగిస్తారోనని గ్రామస్థులు ఎదురు చూస్తున్నారు. సుద్దులు చెప్పే నాయకులే హద్దులు మీరి అక్రమాలకు పాల్పడటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# నడిమి వంకకు రక్షణ గోడ

- భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తాం - మీ కష్టాన్ని మా అందరి కష్టంగా భావిస్తున్నాం

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ - యువజన కాలనీలో హెల్త్ క్యాంపు




చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అనంత ,వైద్య శిభిరంలో మందులను అందజేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

భవిష్యత్తులో వరదల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా ఉండేందుకు నడిమివంకకు రక్షణ గోడ నిర్మిస్తామని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఇప్పటికే చర్చించినట్లు చెప్పారు. శుక్రవారం యువజన కాలనీలో ఎస్కేయూలోని రూరల్ డెవలప్‌మెంట్, సోషల్ వర్క్ విభాగం, ఆర్‌జె వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ ఆక్యంపు నిర్వహించారు. ఎమ్మెల్యే అనంతతోపాటు మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఎవరూ ఊహించని వరద కారణంగా నడిమివంక చుట్టుపక్కనున్న కాలనీల్లో నష్టం వాటిల్లిందని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రక్షణ గోడతో పాటు బ్రిడ్జి ఎత్తు పెంచి శాశ్వత పరిష్కారచర్యలు తీసుకుంటామని చెప్పారు. మీ కష్టాన్ని మా అందరి కష్టంగా భావిస్తున్నామని, ఎవరూ అధైర్య పడొద్దని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, ఎస్కేయూ ప్రొఫెసర్లు మునినారాయణప్ప, శ్రీనివాసరెడ్డి, నగర పాలక సంస్థ ఎంహెచ్‌ఓ గంగాధర్‌రెడ్డి, కార్పొరేటర్లు గోగుల లక్ష్మిదేవి, దుర్గాదేవి, ఇసాక్, వైసీపీ నాయకులు రాధాకృష్ణ, రామచంద్ర, దాదు, వేముల నదీం, 60వ సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# నాటు సారా నుంచి నాగరిక ప్రంచంలోకి

- 141 మంది నాటు సారా విక్రేతలకు ప్రత్యామ్నాయ ఉపాధి

- పరివర్తన 2.0 కార్యక్రమం ద్వారా రుణాలు పంపిణీ

- జిల్లా కలెక్టర్, ఎస్. నాగలక్ష్మీ, ఎస్పీ కాగినేపల్లి పక్కీరప్ప,




కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ పక్కీరప్ప

**అనంతపురం అక్టోబర్ 28 ప్రభాతవార్త**

నాటుసారా తయారీ, అమ్మకాలు చేపడుతూ నిరంతరం పోలీసుల దాడి ఎదుర్కొంటూ దిన దిన గండంగా జీవనం సాగిస్తున్న 141 మంది జీవితాల్లో పరివర్తన 2.0 కార్యక్రమం వెలుగులు నింపింది. భయం భయంగా బతికిన మనుషులకు భరోసానిస్తూ, సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం కల్పించింది. రుణాలు మంజూరు చేసి సమాజంలో గౌరవ ప్రదమైన ఉపాధి వైపు మళ్లేందుకు దారి చూపింది. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, ఎస్పీ కాగినేపల్లి పక్కిరప్ప జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌లు నాటుసార రహిత గ్రామాలలో ప్రత్యామా న్నయ ఉపాధి మార్గాలు చూపించే పరివర్తన 2.0 కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, ఎస్పీ కాగినేపల్లి పక్కిరప్ప జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌లు మోగా చెక్కుతో పాటు లబ్దిదారులకు వ్యక్తిగత చెక్కులను అందజేశారు.

**మరింత మందికి ఆదర్శం కావాలి- జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ :** మంచి మార్గంలో నడవాలి. గతాన్ని వదలి పెట్టాలని మీలో వచ్చిన మార్పుకు వందనం. మిమ్మల్ని చూసి మరింత మంది నాటు సారాకు దూరం కావలి. మీకు అవసరమైతే నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణ అందిస్తాం. గతంలో 67 నాటుసారా గ్రామాలు ఉండేవి, వాటిలో 31 గ్రామాలు హరిత జిల్లాలుగా మారాయి. మీ నడవడిక మిగిలిన గ్రామాల ప్రజలకు ఆదర్శం కావాలి.

**త్వరలో నాటుసారా రహిత జిల్లాగా అనంత - ఎస్పీ ఫక్కిరప్ప :** గ్రామ గ్రామాన్ని జెల్లడపట్టి 31 గ్రామాల్లో నాటు సారా లేకుండా చేయగలిగాం. రానున్న రోజుల్లో నాటుసారా అనే మాటే లేని గ్రీన్ జిల్లాగా అనంతను చూడబోతున్నాం. ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మళ్లిన మీరు ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోండి. తిరిగి పాత దారిలోకి వెళ్లొద్దు. మహిళా పోలీసులు, స్థానిక పోలీసుల ద్వారా మీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం బాధ్యతయుగంగా ప్రవర్తించండి.

**మా సహకారం ఎప్పుడూ ఉంటుంది - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ :** రుణాలు ఇచ్చాం. మీ జీవితలు బాగుపడిపోతాయి. మా పని అయిపోయింది అనుకోవడం లేదు. కొత్త పనిలో మీరు గతంలో మిగతా 4 లో

# పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

- ప్రతిపాదిత క్లస్టర్లను త్వరగా ప్రారంభించండి
- జగనన్న బడుగు వికాసము కింద II యూనిట్లను 197.87 లక్షల రూపాయలు సబ్సిడి మంజూరుకు ఆమోదం
- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



కార్యక్రమానికి హాజరైన అధికారులు

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీలో 6 యూనిట్లకుగాను 9.42 లక్షలు, 2020-23 ఇండస్ట్రియల్ పాలసీలో 5 యూనిట్లకు 17.88 లక్షల రూపాయలు, జగనన్న బడుగు వికాసము కింద 11 యూనిట్లకు గాను 197.87 లక్షలు సబ్సిడి మంజూరు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. వివిధ కారణాల వల్ల 4 యూనిట్లకు సంబంధించి 4 క్లెయిమ్స్‌ను తిరస్కరించామని, ఆ క్లెయిమ్స్‌ను మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్‌లో అక్టోబర్ మాసములో 35 దరఖాస్తులు రాగా అందులో 22 దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా ఆమోదించామన్నారు. ఒక దరఖాస్తును తిరస్కరించామని, మిగిలిన 12 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిఎంఇజిపి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 377 దరకాస్తులను వివిధ బ్యాంకులకు పంపించగా, ఇప్పటి వరకు 284 యూనిట్లకు గాను 63 యూనిట్లు 207.36 లక్షల రూపాయల మార్జిన్ మనీతో గ్రౌండ్ చేయడం జరిగిందన్నారు. 101 యూనిట్లను త్వరితగతిన మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతిపాదించిన నాలుగు క్లస్టర్లలో విజయమెడికల్ క్లస్టర్, అనంతపురం స్వర్ణరత్న క్లస్టర్ డెవలప్‌మెంట్ సొసైటీ, కళ్యాణదుర్గం, అనంత ఆగ్రోఫార్మ్ అసోషియేషన్, వజ్రకరూరు, రాయదుర్గం జీన్స్ ప్యాంట్ మ్యానుఫ్యాక్చర్స్, రాయదుర్గ్ వారితో సమన్వయం చేసుకుని త్వరగా స్థాపించుటకు కార్యచరణ రూపొందించాలని జిల్లా పరిశ్రమల అధికారికి కలెక్టర్ సూచించారు. కాలుష్యానికి సంబంధించి 54 రకాల పరిశ్రమలలోని యంత్రాలు, పర్యావరణ, కార్మికుల భద్రతకు తీసుకోవాల్సిన ప్రమాణాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ప్రతి వారం నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా పరిశ్రమల అధికారి జి.నాగరాజారావు, జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్, నాబార్డు ఎజిఎం ఉష, ఎల్‌డిఎం నాగరాజారెడ్డి, ఏపిఎస్ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ ప్రకాష్ ఫ్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజినేయులు, ఫ్యాప్సియా ప్రెసిడెంట్ నాగరాజు, రీజనల్ రవాణా శాఖ అధికారి సురేష్‌నాయుడు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలే లక్ష్యంగా పరిపాలన

- మాటిచ్చాం..నగర రూపురేఖలు మారుస్తున్నాం - అవినీతికి తావులేకుండా పారదర్శకపాలన - సంక్షేమ పథకాలతో రూ.లక్ష 72 వేల కోట్ల లబ్ధి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ - 19,29 డివిజన్లలో గడపగడపకు మన ప్రభుత్వం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనంత

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

ప్రతిపక్ష నాయకునిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు, మేము కూడా గత ఎన్నికలకు ముందు రావాలి జగన్ - కావాలి జగన్ పేరుతో వెళ్లాం, అప్పట్లో టిడిపి, బిజెపి భాగస్వామ్యంలోని ప్రభుత్వంలో తాము పడుతున్న కష్టాలను ప్రజలు చెప్పారు, జగన్ సిఎం అయితే కష్టాలు తీరుతాయని భరోసా ఇచ్చాం. ఆనాడు ప్రజలకు మేము ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా మూడేళ్లుగా పరిపాలన సాగిస్తున్నామని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని 19,29 డివిజన్ల పరిధిలో కార్పోరేటర్లు బాలాంజనేయులు, సైఫుల్లాబేగ్‌లతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం మూడేళ్లుగా అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లను అందచేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ తన సుదీర్ఘ పాదయాత్రలో నేను విన్నాను, నేను వున్నాను అని భరోసా ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మూడేళ్ల వ్యవధిలో ఏకంగా లక్ష 72 వేల కోట్లను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేదని, కులం, మతం, పార్టీలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత తమదేనన్నారు. జగన్ నాయకత్వంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం నగర రూపురేఖలు మారుస్తున్నామన్నారు. గతానికి, ఇప్పటికి ఎంతో మార్పు తెచ్చామన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరు స్థానిక ంగా సమస్యలను గుర్తించి పరిష్కరించడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అంటే ఎమ్మెల్యే, ఎంపి, మేయర్లు, డిప్యూటి మేయర్లు, కార్పోరేటర్లు, సర్పంచులు కాదని, ప్రభుత్వం అంటే ప్రజలేనని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతోషం వ్యక ్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్‌వసీం, కమీషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్ వాసంతిసాహిత్య, మాజీ మేయర్ రాగే పరశురాం, పలువురు కార్పోరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మినీట్యాంకర్ల వద్ద తొలగించిన మోటార్లను వెంటనే అమర్చిండి

- ప్రజలకు త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించొద్దు

- జీపీఎస్ ఫోటోలతో ఈఓ సుధాకర్‌కు విన్నవించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి



పట్టణ సమస్యలపై ఈఓ సుధకార్‌తో చర్చిస్తున్న పెరుమాళ్ళ జీవానదరెడ్డి.

**పామిడి, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ పరిదిలోని వివిధ వార్డుల్లో ప్రజలకు త్రాగునీటిని అందించటానికి నెలకొల్పిన మినీట్యాంకర్ల వద్ద మోటార్లను తొలగించటం కారణంగా ఆయాప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించిన మోటార్లను అమర్చి నీటిని సరఫరా చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఈఓ సుధాకర్‌ను కలిసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పలుచోట్ల మినీట్యాంకర్ల వద్ద మోటార్లను తొలగించటం కారణంగా నిరుపయోగంగా మారిన మినీట్యాంకర్లకు సంబంధించి జీపీఎస్‌తో కూడిన ఫోటోలతో వినతీపత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీలో నెలకొన్న పారిశుద్ధ్యం, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యపై చర్చించారు. అనేకచోట్ల ప్రజలకు త్రాగునీటిని అందించటానికి నెలకొల్పిన మినీట్యాంకర్ల వద్ద మోటార్లను తొలగించటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. మినీట్యాంకర్ల వద్ద మోటార్లను తొలగించటం కారణంగా నెలకొన్న త్రాగునీటి సమస్యతో ప్రజలు సతమతం అవుతున్నారని అందువల్ల వాటిని పరిశీలించి మోటార్లను అమర్చుతూ నిరుపయోగంగా మారిన మినీట్యాంకర్లను వృద్ధిలోకి తీసుకొచ్చి నీటి సరఫరాను పునరుద్ధరించాలని పెరుమాళ్ళ జీవానందరెడ్డి తెలియజేశారు. దీంతో స్పందించిన ఈఓ సుధాకర్ పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

**నాగిరెడ్డికాలనీలో పర్యటించిన పెరుమాళ్ళ**

పట్టణంలోని నాగిరెడ్డికాలనీలో పర్యటించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి అక్కడ నిరుపయోగంగా మారిన మినీట్యాంకులను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం లోపించటం, డ్రైనేజీ అస్థవ్యస్థంగా తయారై వర్షపునీరు డ్రైనేజీనీరు కలిసిపోయి ఎక్కడికక్కడ స్థంభించిపోవటం, రోడ్లపైనే మురుగునీరు పొర్లుతుండటంతో దోమలు విజృంభిస్తూ ధుర్వాసన వెదజల్లుతోందని త్రాగునీరు త్రాగునీటి సక్రమంగా అందటం లేదని మా జీవన విధానం అగమ్యగోచరంగా మారిపోయిందని తెలియజేస్తూ మమ్మల్ని అదుకోవాలంటూ పెరుమాళ్ళ జీవానందరెడ్డిని కాలనీవాసులు వేడుకున్నారు. దీంతో స్పందించిన ఆయన మీకు అండగా ఉంటూనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

**పిజేఆర్ సేవలను కొనియాడిన ప్రజలు**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి తన పిజేఆర్ ట్రస్టు ద్వార నిరుపేదలకు అందిస్తున్న సేవలు మరువలేనివని ప్రజలు కొనియాడారు. కొత్తబస్టాండ్ సమీపంలో మినీట్యాంకర్ వద్ద మోటర్‌ను తొలగించటంతో నీటి సరఫరా నిలిచిపోయిందని సమస్యను పరిష్కరించాలని అక్కడి ప్రజలు మిగతా 4 లో



నాగిరెడ్డికాలనీలో సమస్యలను తెలియజేస్తున్న ప్రజలు.

## అండగా ఉంటాం అధైర్యపడకండి

-సిఎంను కలిసిన చౌళూరు రామకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు


సిఎంతో రామకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు

**హిందూపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** హిందూపురం వైకాపా మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి ఈ నెల 8న చౌళూరు గ్రామంలో హత్యకు గురయ్యారు. చౌళూరు రామకృష్ణారెడ్డి కుటుంబసభ్యులు శుక్రవారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిశారు. అండగా వుంటాం అధైర్యపడకుండా వుండాలని కుటుంబసభ్యులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చౌళూరు రామకృష్ణారెడ్డి తల్లి, సోదరి, సతీమణి, కుమారుడు వున్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి


మాట్లాడుతున్న కమీషనర్

**హిందూపురం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ కమీషనర్ కోడెల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎంజిఎం పాఠశాలలో నియోజకవర్గం స్థాయి పాఠశాల క్రీడల ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ శారీరకంగా దృఢంగా వుండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడలపై ఆసక్తి చూపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, ఎంఇఒ గంగప్ప, పాఠశాల హెచ్‌ఎం సామ్రాజ్యం, పాల్గొన్నారు.

## ఏపిఆర్‌ఎస్ పాఠశాలలో చెకుముకి పోటీలు


చెకుముకి పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**వరిగి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కొడిగినహళ్లిలోని ఏపి రెసిడెన్సియల్ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రతి ఏడాది ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీధర్‌బాబు, రామకృష్ణ, రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు నిందితులకు రిమాండ్

**హిందూపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** వైకాపా నేత చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య కేసులో 16 మంది ముద్దాయిలను గురువారం అర్ధరాత్రి దాటాక హిందూపురంకు తీసుకొచ్చి నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిందితులను అనంతపురం రెడ్డిపల్లి జైలుకు రిమాండ్‌కు తరలించారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- స్వచ్ఛందంగా 45 మంది రక్తదానం


దాతలను సన్మానిస్తున్న దృశ్యం

**రాయదుర్గంటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీసుల అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ రాయదుర్గం బ్రాంచ్ నేతాజీ యువ సైన్యం , అంబేద్కర్ రక్తదాతల వారి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార ్యక్రమంలో పోలీసుల వారితోపాటు 45 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రక్తదాతలను శాలువతో సత్కరించి సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజి యువ సైన్యం సిద్దేశ్వర, పోలీసు సిబ్బంది హెచ్‌డి ఎఫ్‌సీ యాజమాన్యం సోసైటి సభ్యులు పాల్గొన్నారు.

## వారంలో నూతన మార్కెట్ యార్డు కమిటీ..?

- బిక్కిరి నాగలక్ష్మి పదవి కాలం ముగియడంతో నూతన పాలకవర్గం ఏర్పాటుకు సన్నాహాలు..!- నూతన మార్కెట్ యార్డు చైర్మన్‌గా నాగిరెడ్డిపల్లి రామాంజినేయులు..?


యు.రామాంజినేయులు

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** నియోజకవర్గం అత్యంత ప్రాధాన్యత నామినేటెడ్ పదవుల్లో మార్కెట్ యార్డు పదవి చాలా కీలకం. అయితే ముందుగా మార్కెట్ యార్డు పదవి బిసిలకు ఇవ్వాలన్న ప్రతిపాదనతో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వైసీపీ కార్యకర్త బిక్కి హరి భార బిక్కి నాగలక్ష్మికి కట్టబెట్టారు. దీనిద్వారా ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పడానికి ప్రధాన ఆయుధంగా చేశారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి పదవికి ఎలాంటి ఆటంకం లేకుండా సాగింది. మార్కెట్ యార్డు చైర్మన్‌గాచెప్పడానికి తప్పా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఒక్క రోజు కూడా చైర్మన్ ఛాంబర్‌లో కూర్చున్న సందర్భాలు లేవు అని నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతుంది. అయితే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఒకరినే ఆ పదవిలో కూర్చోబెట్టడం సరైంది కాదు అని ఏడాది మాత్రమే మార్కెట్ యార్డు చైర్మన్ పదవి కాలం కావడంతో ఇక బిక్కి నాగలక్ష్మి పదవి కాలం కూడా ముగియడంతో ఈ సారి బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైరవానితిప్ప సొసైటీ అధ్యక్షులు యు.రామాంజినేయులుకు ఈ పదవి ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు జరిగినట్లు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు రామాంజినేయులు వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే స్పీడ్‌తో వచ్చే ఎన్నికలకు సమాయత్తం అవుదామని రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఇకపై టీడీపీలో నెలకొన్న అనిశ్చితిపై ఎప్పటికప్పుడు టీడీపీ క్యాడర్‌ను పార్టీలోకి లాగేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

## కార్యకర్త పాలయ్య మృతికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**బ్రహ్మముద్రం అక్టోబర్ 28 ప్రభాతవార్త, :** మండలంలోని గోవిందయ్యదొడ్డి రంగయ్య తండ్రి పాలయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందగా విషయం తెలుసుకొన్న వైసీపి కన్వీనర్ బనవరాజు, ఎంవిటీని భూషప్ప, శరణప్ప, తదితరులు నాయకులు పాలయ్య మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంభంకు అన్నివిధాలా సహాయం చేస్తామని అన్నారు.

## ఆర్‌డిటి ఆసుపత్రి దగ్గర కొనసాగుతున్న ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్

- కళ్యాణదుర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్-2 - ప్రతిరోజుమధ్యాహ్నం I గంటలకు వడ్డిస్తారు


ఆర్డిటి ఆసుపత్రి వద్ద అన్నం వడ్డిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కేంద్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం వానువంశరాయ చౌదరి, వారికుమారుడు ఉన్నం మారుతిచౌదరి ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఉచిత భోజనం ఏప్రిల్ 20న ప్రారంభించారు. ఆసుపత్రికివిచ్చేసి వివిధఅనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన వారు అదే విధంగా మారుమూల గ్రామం నుంచి పట్టణంకి వివధ ప్రభుత్వ కార్యాలయాలకు, బ్యాంకులకు, వివిధ పనులకు వచ్చే నియోజకవర్గ ప్రజలు అన్నదానం సద్వినియోగం చేసుకున్నారు. కళ్యాణ దుర్గం పట్టణంలోని మున్సిపాలటీ కేంద్రంలో ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ఉచిత భోజనం కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందని, ఇందులోభాగంగానే ఆర్డిటి ఆసుపత్రి దగ్గర నేటికీ 160వ రోజు ఎర్రంపల్లి మాగం ఈరన్న, పాపంపల్లి లావణ్యకుమార్, ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్‌లో ఉచిత భోజనం వడ్డించారు. అదే విధంగా పార్టీ కార్యాలయం వద్ద మరేంపల్లి పెయింటర్ రాజు, వన్నూరుస్వామిలు భోజనం వడ్డించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 1:00 పిఎం నుంచి కొనసాగుతోందన్నారు.

## నేడు మున్సిపల్‌కార్యాలయంలో అత్యవసర సమావేశం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అనాధలైన చిన్నారులకు అండగా ఆర్డిటి

వార్త ప్రభావం


చిన్నారులతో మాట్లాడుతున్న ఆర్డిటిసి సిబ్బంది

**శెట్టూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం డిఇజన్ శెట్టూరు మండలం బసంపల్లి గ్రామంలో గత కరోనా సమయంలో తల్లిపద్మావతిని కోల్పోగా, బుధవారం రాత్రి అనారోగ్యంతో తండ్రి మధుసూధన్‌చౌదరిని కోల్పోవడంతో వారికిగల ఇద్దరు చిన్నారులు అనాధలయ్యారు. దీంతో ప్రభాతవార్త "తల్లి, తండ్రులను కోల్పోయి అనాధలైన ఇద్దరు బాలికలు " అన్న కథనాన్ని ప్రచురించారు. దీనికి స్పందించిన ఆర్‌డిటి సంస్థ వారు ఆ చిన్నారులు అశ్విని, లక్ష్మిల పరిస్థితిని తెలుసుకుని గ్రామాన్ని, కుటుంబాన్ని సందర్శించారు. అందులో ఐఎఫ్ఐ డైరెక్టర్ వన్నూరప్ప, రీజనల్ డైరెక్టర్ లక్ష్మనరావులు మాట్లాడుతూ.. అమ్మా, నాన్న లేరని అధైర్య పడవద్దు, మీకు అండగా ఆర్‌డిటి సంస్థ ఉంటుంది. ముఖ్యంగా పిల్లల చదువుల విషయంలో, ఆరోగ్య విషయంలో తగు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. మన అనంతపురం, పుట్టపర్తి జిల్లాల్లో చాలా మంది అమ్మా, నాన్న లేని పిల్లలకు విద్యపరంగా స్పందించు సాయం అందించి కార్యక్రమం ద్వారా సహాయం అందిస్తున్నామని ఈ సహాయం చేస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బసంపల్లి గ్రామానికి చెందిన ఆర్‌డిటి మహిళా సంఘాలు, ఇందిరా, ఝాన్సీ మహిళా సంఘాలు వెంటనే స్పందించి రూ.5వేలు సహాయం చేసి వారి ఉదారతను చాటుకున్నారు. అవసరంఉ ఉన్న వారిని ఆదుకోవాలనే భావం మా అందరిది ఆర్‌డిటి సంస్థ ద్వారానే నేర్చుకున్నామన్నారు. సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఎటిఎల్ బాషా, రామాంజి, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాలకు పరిహారం అందలేదు


విచారణ చేస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గవిమఠం దేవాలయ భూములకు సంబంధించిన కరెంటు స్తంభాలకు పరిహారం ఇవ్వలేదని బెలుగుప్ప గ్రామానికి చెందిన తిప్పేస్వామి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా గవిమఠ కమిషనర్ కె.చిట్టమ్మ విచారణ చేయగా సర్వే నెంబర్ 114లో 48 పోల్స్‌కు పరిహారం ఇవ్వలేదని, ఆ పరిహారాన్ని వెంటనే సుజల కంపెనీకి చెందిన పరిహారం వెంటనే దేవదాయ శాఖకు అందించాలని తెలిపారు. లేనిచో పై అధికారులతో చర్యలుతీసుకుంటామని తెలిపారు. అందులోభాగంగా బెలుగుప్ప రామేశ్వరస్వామి దేవాలయానికి 504 సర్వే నెంబర్‌లో 164 ఎకరాలకు ఎస్సీ కార్పోరేషన్ వారు 9లక్షలు ఆ దేవాలయానికి ఇచ్చారు.మిగతా 22 లక్షలు ఎస్సీ కార్పోరేషన్ వారు చెలి ఁచిన మొత్తాన్ని వేరే దేవాలయానికి సమకూర్చారు. వెంటనే ఆ రూ.22 లక్షలను బెలుగుప్ప రామేశ్వరస్వామి దేవాలయానికి అందజేయాలని ఆలయ పూజారి, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, కరుణాకర్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంట కోత ప్రయోగం



**బెలుగుప్ప, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలో శ్రీరంగాపురం గ్రామంలో శుక్రవారం రోజు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రేమ్‌చంద్ వేరుశనగ పంట కోతప్రయోగాన్ని నిర్వహించారు. ఈ గ్రామానికి చెందిన వెంకటరెడ్డి పొలంలో 5:5 విస్తీర్ణంలో 3.95 కెజిలు తూకాల ద్వారా వేరుశనగ వచ్చిందని ఎకరానికి 395 కెజిలు ఉంటాయని వ్యవసాయ అధికారి పృత్యుసాగర్ తెలిపారు. ఈ ప్రయోగాల వల్ల వాతావరణ భీమాకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిఒవైఎస్ఒ, విఆర్ఓలు, విఆర్ఎ, గ్రామ వ్యవసాయ అధికారి అఖిల, సుజాత, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆవు మృతి 30వేల నష్టం


మృతి చెందిన ఆవు

**గుడిబండ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో అనిత, నింగయ్య దంపతులు జీవనోపాధి కోసం రెండు ఆవులను పెంచుకుంటూ పాల ఉత్పత్తితో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం దాదాపు 30 వేల రూపాయల విలువ చేసే ఒక ఆవు చనిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ దంపతులకు నలుగురు సంతానం, ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఈ సందర్భంగా నింగయ్య మాట్లాడుతూ.. తన భార్య పక్షవాతంతో బాధపడుతోందని, పెద్ద కూతురు మతిస్థిమితం కోల్పోయి కుటుంబ పోషణ భారమైన నేపథ్యంలో ఆవు కూడా చనిపోవడంతో మొత్తం కుటుంబం ఆందోళన చెందుతున్నామని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.

## వైయస్ఆర్ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్‌కుమార్


నూతన హెల్త్‌క్లినిక్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 28 ప్రభాతవార్త,:** మండలంలోని తీటకల్లు గ్రామంలో వైయస్ఆర్ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో ప్రజా వైద్యాదికారి రాజేష్‌కుమార్ పాల్గొని గ్రామంలో ఓపి సేవలు అందించి అవసరమైన మందులు అందించిన అనంతరం 104 సేవలను బీపి, షుగర్ పరిక్షించారు అనంతరం నడవలేని స్థితిలోవున్న వారికి ఈంటిదగ్గరకేవెళ్లి వైద్యం అందించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న హెల్త్‌క్లినిక్ పనులను పరిశీలించారు నిర్మాణంలో నాణయత పాటించాలని సూచించారు

## కొండాపురంలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ముళ్ళపొదల తొలగింపు

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 28 ప్రభాతవార్త, :** మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి అనిత అధ్వర్యంలో గ్రామంలో డ్రైడే కార్యక్రమంను ప్రజలకు వివరించి పరిసరాలను పరిశుభ్రంగావుంచుకోవాని సూచించి ప్రతిశుక్రవారం తప్పక డ్రైడేలో భాగంగా ఇళ్ళలోవున్న నీటిని పూర్తిగా పారవేసి ఎండలో పెట్టిన అనంతరం నీటిని నింపుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఎక్కడైనా నిలిచిన మురుగునీరు, ముళ్ళపొదలను తొలగించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు

## చెకుముఖి ట్యాలెంట్‌పై వ్యాసరచన పోటీలు


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**బొమ్మనహాళ్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం చకుముఖి ట్యాలెంట్‌పై విద్యార్థులకు వ్యాసరచన ఎంతలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదిమానవుడు తన అవసరాల నిమిత్మఐ రాయి, దూది, చకుముఖి పేరుతో ఉప్పును కనుగొన్నాడని నేడు ఆధునిక యుగంలో వాటిపై విద్యార్థులకు ఏ మాత్రం అవగాహన ఉందో గుర్తించడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యాయులు టి.రవిచక్రవర్తి, ఎన్.తబస్సుం, ఎం.సరస్వతి, కెఆర్.సునీతలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం కేసు నమోదు


తప్పిపోయిన వ్యక్తి కురుబ వన్నూరుస్వామి (ఫైల్‌ఫోటో)

**బొమ్మనహాళ్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బొమ్మనహాళ్ కేంద్రంలో నివాసం గల కురుబ వన్నూరుస్వామి 35 అక్టోబర్ 15వ తేది రాత్రి 9 గంటలకు ఇంటి నుంచి గ్రామంలోకి వెళ్లి వస్తానని చెప్పి ఇంత వరకు ఇంటికి రాలేదని బంధువులు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికారు. ఎంతనీ ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం తప్పిపోయాడని తమ్ముడు కురుబ రంగప్ప బొమ్మనహాల్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శివ తెలిపారు. అనంతరం ఎస్సై విలేకర్లతో మాట్లాడుతూ.. తప్పిపోయిన వ్యక్తి కోసం విడపనకల్లు, ఉరవకొండ, కణేకల్లు, హీరేహాల్, గుమ్మఘట్ట, రాయదుర్గం పోలీస్ స్టేషన్లకు సమాచారం పంపినట్లు వారు తెలిపారు. తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఇతని ఆచూకీ లభిస్తే బొమ్మనహాల్ ఎస్సై ఫోన్ నెంబర్ 9346010584, రాయదుర్గం రూరల్ సిఐ 9440796825 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎఎస్సై బాషా, జమేదార్లు శ్రీనివాసులు, హనుమాన్‌నాయక్, సురేష్, కానిస్టేబుళ్లు రుద్ర, పుల్లయ్యరాజయాదవ్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్ట్ - గుట్కా ప్యాకెట్లు స్వాధీనం


గుట్కా ప్యాకెట్లు చూపుతున్న ఎస్ఐ

**చిలమత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** అక్రమంగా గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనివద్ద నుండి 3250 రూపాయల విలువ చేసే గుట్కాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్ఐ, సెబ్ ఎస్ఐ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా గోరంట్ల మండలం బూదిలి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి అక్రమంగా గుట్కా ప్యాకెట్లు తరలిస్తుండడంతో అతన్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా జబ్బార్ బాషా


ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జబ్బార్ బాషా

**రామగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా జబ్బార్‌బాషా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. తన విధులు సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. సర్పంచులు, అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాల్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తానన్నారు.

## నూతన తహాశీల్దార్‌గా పివి రమణ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు చేపట్టిన తహాశీల్దార్ పివి రమణ

**కనగానపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో శుక్రవారం నూతన తహాశీల్దారుగా పివి రమణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంబుల పూలకుంట తహాశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ ఇన్‌చార్జ్ తహాశీల్దారుగా పనిచేస్తున్న జీవి ప్రసాద్ డిప్యూటీ తహాశీల్దారు స్థానానికి వెళ్లారు. నూతన తహాశీల్దారు పివి రమణ మాట్లాడుతూ.. రైతులకు, ప్రజలు, విద్యార్థుల సమస్యల పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు తహాశీల్దారు కార్యాలయ సిబ్బంది బొకేలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు జివి ప్రసాద్, ఆర్ఐ షణ్ముఖకుమార్, విఆర్ఓలు చెన్నకేశవులు, ముత్యాలు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం సిఐ ప్రవర్తనపై న్యాయవాదుల నిరసన


విధులు బహిష్కరించి న్యాయమూర్తికి వినతిపత్రం సమర్పిస్తున్న న్యాయవాదులు దృశ్యం

**పుట్టపర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** హిందూపురం అడ్వకేట్ ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ, అడ్వకేట్ కమీషన్ పట్ల దురుసుగా ప్రవర్తించిన 1టౌన్ సిఐ ఇస్మాయిల్ అబ్దుల్ వైఖరిని పుట్టపర్తి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఆక్షేయించింది. శుక్రవారం ఉదయం బార్‌అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి సిఐ దురహంకార వైఖరిని ఖండిస్తూ తీర్మాణం చేశారు. అనంతరం న్యాయమూర్తి రాకేష్‌కు వినతి సమర్పించారు. కోర్టు ధిక్కరణకు పాల్పడడంతో పాటు న్యావాదుల పట్ల దురుసుగా ప్రవర్తించడం పట్ల జిల్లా వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్‌లు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయన్నారు. న్యాయ వ్యవస్థ బ్రతకాలంటే ఇలాంటివి పునరావృతం కాకుండా బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించిన సిఐపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు నాగమల్లేశ్వర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి, లెక్కల యదుభూషణ్, పూజారి ప్రసాద్, అతావుర్ రహిమాన్, నాగేంద్ర, అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం సరఫరాచేసే గ్యాంగ్ అరెస్టు


మద్యం పాకెట్లతో పట్టుబడిన వ్యక్తులను చూపుతున్న పోలీసులు

**కనగానపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కర్ణాటక మద్యంను తిరుమణి నుంచి రామగిరి మండలం, కనగానపల్లి మండలం, కంబదూరు మండలాలకు సరఫరా చేసే గ్యాంగ్‌ను కనగానపల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐవార్డ్స్ (90ఎంఎల్) టెట్రాపాకెట్లు 480 పాకెట్లు, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ 180 ఎంఎల్ టెట్రాపాకెట్లు 96 మూడు మోటారు సైకిళ్లను ఎరుకల నాగరాజు సాకే సదానంద, తిప్పేపల్లి గ్రామం కంబదూరు మంలం, ఎరికల బొమ్మన్న చెన్నేపల్లి గ్రామం, కంబదూరు మండలం, చాకలి నాగభూషణం కర్తనపర్తి గ్రామం, కంబదూరు మండలం, బోయ రామాంజి చెన్నేపల్లి, కంబదూరుమండలం, పారిపోయిన వ్యక్తి వీరి నలుగురిని శివపురం గ్రామం వద్ద పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఆంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్‌లు అశోక్‌కుమార్, మహ్మద్ అరీఫ్, హరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవ పోలీస్ బ్యాండ్

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**


పోలీసు బ్యాండ్ కార్యక్రమంలోని పలు దృశ్యాలు



పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ, పోలీస్ బ్యాండ్ బృందాల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, డివిజన్ స్థాయి సర్కిల్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని టి సర్కిల్‌లోపోలీసు బ్యాండ్ ప్రదర్శన, అమరుడైన హంపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. హంపన్న తల్లి మారెక్కను సత్కరించారు. అనంతరం టి సర్కిల్ నుంచి పోలీసు అమర వీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ కొనసాగింది. సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫణి, మార్కెట్‌యార్డు చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, సిఐలు తేజోమూర్తి, శ్రీనివాసులు, పలువురు ఎస్సైలు, సిబ్బంది, గ్రామ/వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, విద్యార్థులు, పట్టణంలోని ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులపై విజిలెన్స్ దాడులు తగదు


సమావేశంలో మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** తిరుపతిలో నాయీబ్రాహ్మణులపై విజిలెన్స్ అధికారులు అక్రమంగా దాడులు చేయడం దుర్మార్గమని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఖండించారు. శుక్రవారం సాయి అరామంలో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ, తిరుమలలో కళ్యాణ కట్ట వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతూ అక్కడి నాయీ బ్రాహ్మణులు రెండు రోజుల పాటు తలనీలాలు తీయడం మానుకున్నారన్నారు. దీనిని సాకుగా తీసుకొని విజిలెన్స్ అధికారులు నాయీ బ్రాహ్మణులను కులంపేరుతో ధూషించి దాడులు చేశారని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కులంపేరుతో దూషించరాదని ప్రభుత్వం జీవో కూడా చేసిందన్నారు. దాడులు చేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసులు, రమేష్, మారుతి ప్రసాద్, రవి, పట్టణ నాయకులు రాజా, చలపతి, ప్రవీణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై సమీక్షా సమావేశం


సమీక్షా సమావేశం దృశ్యం

**బుక్కపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండలకేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డ్వామా జిల్లా పిడి రామాంజినేయులు ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ, అడిషనల్ మ్యాన్ డేస్ లేబర్ పెంచాలని, పాలంటేషన్ పూర్తీ చేయాలని, పనిపై అలసత్వం వహించరాదనిఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎపిడి, ఎపిఓలు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు సిబ్బంది పనితీరుపై సమీక్షించారు.

# మహిళలు, చేనేతల అభివృద్ధికి విశేష కృషి..

## - మెగా చెక్కుల బహుకరణలో సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్


కోటి రూపాయల మెగా చెక్కును చేనేతలకు అందిస్తున్న కలెక్టర్


6.50 కోట్ల డ్వాక్రా రుణాల చెక్కును మహిళలకు కలెక్టర్ అందజేస్తున్న దృశ్యం

సోమందేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళలు, చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాల యంలో స్థానిక కెనరాబ్యాంకు వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు ముద్ర యోజన పథకం కింద రూ. కోటి రుణాలు కెనరాబ్యాంకు ద్వారా ఇవ్వడం జరుగు తోందని, అందుకు సంబంధించిన మెగా చెక్కును సంబంధిత బ్యాంకు అధికారులు, చేనేతలకు అందించారు. అందులో సోమం దేపల్లి మండలంలోని 100 మంది చేనేత కార్మికులకు రూ.50వేల చొప్పున 50 లక్షలు, అదే విధంగా ధర్మవరం 1, ధర్మవరం 2 కింద రూ.50 లక్షలు కార్మికులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళల కోసం మహిళా అభ్యుదయం కోసం డ్వాక్రా మహిళలకు 6.50 కోట్లు రుణాలు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరుగుతోందని, అందుకు సంబంధించిన మెగా చెక్కును మహిళలకు, అధికా రులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. రాష్ట్ర ప్రభు త్వం అన్ని విధాలా చేనేతలను మహిళలను ఆదుకోవాలనే సత్సంకల్పంతో పలు రకాల ప్రభుత్వపథకాలు, వాటి సంక్షేమ పథకాలను ఆ యా కుటుం బాలకు చేరవేయడం జరుగుతోందన్నారు. అనంత జిల్లాలో చేనేత పరిశ్రమలో సుమారు 4 లక్షల కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామ న్నారు. కార్మికుల కష్ట సుఖాలను గుర్తించి వారికి పెట్టుబడి సాయం కింద ముద్రాయోజన పథకం కింద వ్యక్తిగత రుణాలు మంజూరుకు శ్రీకారంచుట్టామన్నారు. అదే విధంగా మహిళలు ఆర్థిక పరి పుష్టి సాధించే రీతిలో వారికి విరివిగా డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు అందివ్వడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఒకనిర్దిష్ట లక్ష్యంతో అందిస్తున్న రుణాలను లబ్దిదారులు సద్వినియోగ పర్చుకుని వారి జీవన స్థితిగతులు మెరుగు పర్చుకుని కుటుంబాలను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొం దించుకోవాలన్నారు. కార్యక్రమంలోరీజనల్ మేనేజర్ లారెన్స్, ఎల్ బిఎం సాయినాథ్‌రెడ్డి, డిఎం.రామ్‌ప్రసాద్, కెనరా బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, చేనేత, జౌళిశాఖ ఎడి రమేష్, ఏడిఒలు పెద్దయ్య, ఈశ్వరయ్య, సత్యసాయి జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు బుస య్యగారి పల్లి ఆంజి నేయులు, మంచాల అశ్వర్థ, వందలాది మంది మహిళలు, చేనేతలు పాల్గొన్నారు.

# విద్య రంగం బలోపేతమే సీఎం జగన్ సంకల్పం

## - నాడు నేడుతో మారుతున్న పాఠశాలల రూపురేఖలు


నాడు నేడు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్య రంగం బలోపేతమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంకల్పంతో ముందుకెళ్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 35వ డివిజన్ పరిధిలో రూ.80 లక్షల వ్యయంతో నాడు నేడు పథకంలో భాగంగా ఝాన్సీ లక్ష్మిభాయ్ పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులకు శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, నగర కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, స్థానిక కార్పోరేటర్ కొండ్రెడ్డి రాధలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు కూడా కార్పోరేట్ విద్యను అందించా లన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగానే నాడు -నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పో రేట్ పాఠశాలల తరహాలో సౌకర్యాలను అందిస్తున్నా రన్నారు. అంతేకాకు ఒడా స్కూల్ బ్యాగులు, షూలు, యూని ఫాం తదితరాలు ఒక కిట్టు రూపంలో అందిస్తున్నారన్నారు. దీంతో పాటు ఉన్నత చదువులు చదివే వరకు తోడుగా నిలుస్తున్నా న్నారు. నగరంలో రూ.19 కోట్లతో వివిధ దశలలో ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరిం చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, డివిజన్ కన్వీనర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు నరసింహులు, విజయ భాస్కర్, లోక్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రత విషయంలో రాజీ పడకండి

## - లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం కావాలి - జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్


టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్‌లు

పుట్టపర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

శాంతి భద్రతల విషయంలో పోలీసులు రాజీ పడకుండా విధులు నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి సమీక్షలో భాగంగా ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్‌తో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఎస్‌పి మాట్లాడుతూ, నవంబర్ 11, 12 తేదీల్లో జరిగే లోక్ అదాలత్‌లో పెద్ద మొత్తంలో కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల్లో విచారణ పూర్తీ చేసి కోర్టులో త్వరగా నెంబర్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, గుట్కా, జూదం, బెట్టింగ్‌లపై గట్టి నిఘా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించి వాటికి పరిష్కారం చూపాలని, మహి ళలపై జరిగే నేరాలను అరికట్టి ఆ నేరాలపై వేగవంతంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఫోక్సో తదితర కేసుల విషయంలో అలసత్వం ఉండరాదని, ఈ యేడాది జరిగిన గ్రేవ్ కేసులు అంతకుమునుపు పెండింగ్‌లో ఉన్న యుఐ గ్రేవ్ కేసులు ఫ్యాక్షన్ కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టాన్నారు. లిస్టుల వారి అనుచరుల కదలికలపై నిరంతర నిఘ ఉంచాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల మహిళల రక్షణ ముఖ్యంగా భావించాలన్నారు. ఎక్సైజ్ అధికారులతో కలసి ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బందితో సమావేశమై ఏమి చేయాలో? ఏమి చేయకూడదో? దిశానిర్దేశం చేయాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న నేరా లపై ప్రత్యేక నిఘా పెట్టామని, కీలక కేసుల్లో ఘటన స్థలంలోని ఆ ధారాలు సక్రమంగా, శాస్త్రీయ పద్ధతిలో సేకరించి సమగ్రంగా దర్యాప్తు చేపట్టాల న్నారు. అప్పుడే నిందితులకు శిక్షపడే అవకాశం ఉంటుందన్నా రు. సాంకేతికతను విరివిగా వాడుకొని కేసులు పరిష్కారంలో నైపుణ్యతను సాధించాలన్నారు. రోడ్డు భద్రతపై దృష్టి పెట్టి రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నారు. పోలీసు విధుల్లో పారదర్శకత, అంకిత భావం, నిష్పక్ష పాతం ముఖ్యమన్నారు. అప్పుడే పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. పోలీసు ఉద్యోగంగా కాకుండా సేవా భావంగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్‌రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సుబ్బా రావు, జిల్లా వ్యాప్తంగా డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు, వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి సామాజిక కృషి విభాగాల సేవలు వెలకట్టలేనివి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


మెడికల్ క్యాంపులో మందులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విభాగాలు చేస్తున్న కృషి వెలకట్టలేనివని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఇటీవల అనంతపురంలో వరదలు సంభవించిన తరుణంలో ప్రభుత్వంతో పాటుగా విద్యార్థులు, పరిశోధకులు ఆచార్యులు సహాయక కార్యక్రమాల్లో చాలా విరివిగా పాల్గొన్నారు. వరదలు తగ్గుముఖం పట్టాక ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులకు ఏఏ అవసరాలు ఉన్నాయో సర్వే, ఫీల్డ్ వర్క్ ద్వారా నివేదికను అందించా రన్నారు. మేయర్ మాట్లాడుతూ.. ఎస్కేయూ విద్యార్థులు ఉద్యమాల్లోనూ సేవా దృక్పథంలోనూ ముందు న్నారన్నారు. ముంపు ప్రాంతంలో అనారోగ్యాలు ప్రబలకుండా ముందు చూపుతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ అభివృద్ధి, సోషల్ వర్క్ విభాగం అధిపతి ఆచార్య ముని నారాయణప్ప మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి, సామాజిక కృషి విభాగం విద్యార్థులు పరిశోధకులకు కలిసి కష్టాల్లో ఉన్న వారికి అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం నగర కమిషనర్ భాగ్యలక్ష్మి మాట్లా డుతూ.. ఎస్కేయూ విద్యార్థుల కృ షి వారి నివేదిక సేవలు అందిం చడానికి నిజమైన బాధితులను గుర్తించడానికి వీలు కల్పించింద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, సోషల్ వర్క్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ పిపి రోజ్‌బాబు, టీచింగ్ అసిస్టెంట్ డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ తలారి యుగంధర్, డాక్టర్ జి.జయ చంద్రరెడ్డి, డాక్టర్ ఎ.రామలింగయ్య, త్రివేణి, సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూషన్ అండ్ ఇంక్లూజివ్ పాలసి విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కె.వెంకటరెడ్డి, రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ బి.కొండారెడ్డి, డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్‌రెడ్డి, గ్రామీణ అభివృద్ధి సోషల్ వర్క్ విభాగం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదానం


పోలీస్ డిస్పెన్సరీని ప్రారంభిస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), అక్టోబర్ 28, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు శుక్రవారం జిల్లా కేంద్ర వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి, పోలీసుల కుటుంబాలకు, సాధారణ ప్రజలకు మెడికల్ చెకప్‌లు నిర్వహించి వారి ఆరోగ్య సమస్యలు గుర్తించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఈ క్యాంపులో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బందితో పాటు స్థానిక సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాలు పంచుకొని రక్తదానం చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ సిబ్బందికి కావాల్సిన సాధారణ మందులు అందుబాటులో ఉండే విధంగా నూతన పోలీస్ డిస్పెన్సరీని (ఔషధాలయం) జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ డాక్టర్లు అజయ్ కుమార్ రెడ్డి, నాగరాజు నాయక్, రేణుక, రాధా, సందీప్ కుమార్, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది ఎఆర్ అడ్మిన్ ఆర్‌ఐ టైసన్, హోంగార్డు ఆర్‌ఐ శ్రీశైలం రెడ్డి, వెల్ఫేర్ ఆర్‌ఎస్‌ఐ చంద్రశేఖర్, ఇతర పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# బొక్సంపల్లిలో గడపగడప కార్యక్రమం - హాజరైన ఎమ్మెల్యే జెడ్పిచైర్ పర్సన్‌లు


సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

రొద్దం, అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

రొద్దం మండల పరిధిలోని బొక్సంపల్లి గ్రామంలో శుక్రవారం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, జెడ్పిపి చైర్ పర్సన్ గిరిజమ్మ లు హాజరైయ్యారు. సర్పంచ్ గుర్రం రత్నమ్మ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గ్రామ మండల పరిషత్ పాఠశాల అదనపు గదుల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజే స్తున్న సంక్షేమ పథకాలు, పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే జగనన్న గృహ నిర్మాణ భూ పట్టాలను లబ్దిదా రులకు అందజేయడంతో లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సియం జగన్న ప్రవేశపెట్టిన నవరత్నాలను తెలియజేశారు. సంక్షేమ పథకాలు అందలేదని కొందరూ ఎమ్మెల్యే, జెడ్పి చైర్ పర్సన్ దృష్టికి తెలిపాగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనంతాచారి, మండల అధికారులు, ఎంపిపి చంద్రశేఖర్, వైసీపీ మండల కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు బి.నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీనివాసులు, కలిపి సొసైటి అధ్యక్షులు శ్రీనివాసులు, విశ్వనాథ్‌రెడ్డి, మండలాల వైసీపీ సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్, వైఎస్ఆర్‌సీపీ, అనుబంధ సంఘం నాయకులు, డీలర్లు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి సమగ్రశిక్షలో అంతా గందరగోళం...!

## శ్రీ సత్యసాయి జిల్లాకు సగం మంది ఉద్యోగులు కేటాయింపు - తాజాగా రెండు జిల్లాలో 9 మంది రిప్యాట్రేషన్ వారం రోజులుగా ఎక్కడికక్కడే ఆగిపోయిన పనులు - ఖాళీల భర్తీకి నేటికి నోటిఫికేషన్‌ను జారీ చేయని అధికారులు


సమగ్రశిక్ష కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆ కార్యాలయంలో ప్రస్తుతం గందరగోళం నెలకొంది. ఉన్న సగం మంది ఉద్యోగులను శ్రీ సత్యసాయి జిల్లాకు కేటాయించడంతో పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. ఉన్న వారిలో 9 మంది వారం క్రితమే క్రితమే మాతృ శాఖకు రిప్యాట్రేషన్ అయ్యారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయ్యాయి. ఖాళీల భర్తీకి జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చినప్పటికీ సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు నేటికి నోటిఫికేషన్‌ను విడుదల చేయకపోవడం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులలో దాదాపు సగం మంది ఉద్యోగులను శ్రీ సత్యసాయి జిల్లాకు కేటాయించారు. ప్రస్తుతం ఐఈడీ కోఆర్డినేటర్, ప్లానింగ్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ఐఈడీ-1,2, అసిస్టెంట్ జీసిడివో, ఇద్దరు అసిస్టెంట్ ఎంవోలు, అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ అలెస్కో పోస్టుల్లోని హెచ్‌ఎంలు, టీచర్లు ఐదు రోజుల క్రితమే మాతృశాఖ అయిన విద్యాశాఖకు పంపిస్తూ, ఖాళీల భర్తీకి అనంతపురం జిల్లా కలెక్టర్ వారం క్రితమే అనుమతి ఇచ్చారు. ఆ విధంగా 9 మందిని రిప్యాట్రేషన్ చేశారు. కానీ ఖాళీల భర్తీకి మాత్రం నేటికి నోటిఫికేషన్‌ను విడుదల చేయలేదు. నోటిఫికేషన్ ఎప్పుడిస్తారని పలువురు విలేఖర్లు డీపీసీ, ఏపిసిలను పలు మార్లు అడగగా...అదిగో..ఇదిగో అంటూ గత వారం రోజులుగా చెబుతూ కాలాన్ని నెట్టుకొస్తున్నారు. దీంతో రెండు జిల్లాలోని సమగ్రశిక్ష కార్యాలయాల్లోని ఆయా విభాగాల్లో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయ్యాయి. ఈ విషయం డీపీసీ, ఏపిసిలకు తెలిసినప్పటికీ నోటిఫికేషన్ గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం.

**ఆ ఉద్యోగులు వెళ్తున్నారు...వస్తున్నారు :**

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో పనిచేస్తూ ఇటీవల జరిగిన పోస్టుల విభజనలో సగం మంది ఉద్యోగులు శ్రీ సత్యసాయి జిల్లాకు వెళ్ళిన విషయం అందరికీ తెలిసిందే. కానీ శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష కార్యాలయాన్ని తాత్కాలికంగా పాత డైట్ కళాశాలలో ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ఎలాంటి రికార్డులు, ఫర్నీచర్స్, కంప్యూటర్లు, ఇతర సామాగ్రి లేకపోవడం విశేషం. ఈవిషయం ఉమ్మడి అనంతపురం జిల్లా డీపీసీ, ఏపీసీలకు తెలిసినా కూడా రికార్డ్స్, కంప్యూటర్లు, ఫర్నీచర్స్, ఇతర సామాగ్రి శ్రీ సత్యసాయి జిల్లాకు ఇవ్వాలని ఉన్నతాధికారుల నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు కానీ, ఉత్తర్వులు కానీ రాలేదని చెబుతుండటం గమ నార్హం. దీంతో కొత్త జిల్లాకు అలాట్ అయిన ఉద్యోగులు ప్రతి రోజూ ఉదయమే ఆఫీస్‌కు వెళ్ళి సాయంత్రం వరకు అక్కడే ఉండి తిరిగి ఇంటికి వెళ్ళి పోతున్నారు.

**నోటిఫికేషన్ ఇవ్వడానికి స్పష్టత ఏదీ? :**

ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఐఈడీ-1, అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ ఏఎంవో, శ్రీ సత్యసాయి జిల్లాలో ఐఈడీ కోఆర్డినేటర్, ప్లానింగ్ కోఆర్డినేటర్, అలెస్కో, అసిస్టెంట్ జీసిడివో, అసిస్టెంట్ ఏఎంవో, అసిస్టెంట్ ఐఈడీ-2, అసిస్టెంట్ అలెస్కో పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ ఖాళీల భర్తీకి అంతపురం జిల్లా కలెక్టర్ వారం క్రితమే అనుమతి ఇచ్చారు. అదే విధంగా విద్యాశాఖ కమీషనర్-ఎస్పీడీ కూడా తాజాగా ఇచ్చిన ఉత్తర్వుల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోనే ఖాళీలను భర్తీ చేసుకోవాలని పేర్కొన్నారు. కానీ రెండు జిల్లాకు కలిపి నోటిఫికేషన్ ఇవ్వాలా? లేదా, ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే నోటిఫికేషన్ ఇవ్వాలా? అన్నది స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం. అందువలనే డీపీసీ, ఏపిసి నోటిఫికేషన్ ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నట్లు అర్థం అవుతోంది. కనీసం ఇప్పటికైనా డీపీసీ, ఏపిసి స్పందించి నోటిఫికేషన్ విడుదలపై విద్యాశాఖ కమీషనర్-ఎస్పీడీ, జిల్లా కలెక్టర్‌తో స్పష్టత తీసుకొని ఖాళీల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి ఆ ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

# మీ అభిమానం నిరుపమానం

## - మీసేవలో తరించడం మా అదృష్టం

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి


రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, అక్టోబర్ 28 ప్రభాతవార్త

మీ అభిమానం నిరుప మానం.. మీ సేవలో తరించడం మా అదృష్ట మని ప్రజ లకు రాష్ట్ర ప్రభుత్వ సల హాదారులు(విద్య) నియా మకమై తొలి సారి అనంతపురం జిల్లాకు విచ్చే సిన ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై ఇంతటి గురు తర బాధ్యతలు అప్పగించి నందుకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నానని, మీ రాకే మాకు నిండుదనం, మీ పిలుపే మాకు ప్రభంజనం అని ఒక అద్వితీయమైన అద్భు తమైన ఘన స్వాగతం పలికిన జిల్లాప్రజలకు ముఖ్యంగా శింగనమల నియో జక వర్గప్ర జలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక కృత జ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వ విద్యా విధానంలో నూతన ఒరవడి ని సృష్టించిన జగనన్న విద్యా సంక్షేమ పథకాలకు మరింత వన్యతెస్తానని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు కృషి చేస్తానని మనస్ఫూర్తిగా మనవి చేసుకుంటున్నానన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సంయుక్త కలెక్టర్


రికార్డులను పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

రాప్తాడులో ఉన్న సచివాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ హాజరైన ఉన్న అసిస్టెంట్, ఫిషరీస్ /లైన్‌మెన్/కంప్యూటర్ ఆపరేటర్/ మహిళా పోలీస్ వారితో వారి రోజూ హాజరు అవుతున్న విధులను వారిని అడిగారు. తరువాత హాజరు పట్టికను పరిశీలిం చారు. కొంత మంది సచివాలయం ఉద్యోగులు హాజరు అవ్వడంపై అసహ నం వ్యక్తం చేశ్వారు. సచివాలయం ఉద్యోగులు రోజూ వారి వారి విధులను క్రమం తప్పకుండా హాజరై, రైతులకు, గ్రామ ప్రజలకు అందు బాటులో ఉండి, వినతులు/సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.

# జిల్లాపోలీసుల సమస్యల పరిష్కారానికి ఎస్పీ గ్రీవెన్స్


గ్రీవెన్స్‌లో సమస్యలను వింటున్న ఎస్పీ

అనంతపురం క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి పోలీసు సిబ్బంది సమ స్యల పరిష్కా రానికి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. పోలీసు సర్వీసులో ఉన్న సమస్యలు, సీనియార్టీ, పదోన్నతి, అనారోగ్య సమస్యలపై సిబ్బంది 19 వినతులు అందజేశారు. ముఖాముఖి విని జిల్లా ఎస్పీ చట్ట పరిధిలో పరిష్కారం చూపాల ని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, జిల్లాపోలీసు అధికారుల సంఘం అడ హక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డిఐజి ఎం.రవిప్రకాష్ 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ


పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న అనంతపురంరేంజ్ డిఐజి రవిప్రకాష్

అనంతపురం క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ డిఐజి ఎం. రవిప్రకాష్ శుక్రవారం స్థానిక 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాపోలీస్‌స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహ ణను పరిశీలించి సమీక్ష చేశారు. స్టేషన్‌పరిధిలోని ప్రాంతాలు చాలా వరకు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో ల్యాండ్ ప్రాడ్స్, ఛీటింగులు జరుగుతుండటం సాధారణం. జాగ్రత్తగా కేసు లు నమోదు చేయాలని, అక్రమాలకు పాల్పడిన నిజమైన /అర్హులైన వారిని వదలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అయితే ఎట్టిపరిస్థి తుల్లోను సివిల్ పంచాయితీల జోలికి వెళ్లరాదన్నారు. డిఐజితోపాటు అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిఐ జాకీర్ హుస్సేన్ తదిరతులు పాల్గొన్నారు.

# సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై షాపులలో దాడులు

అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు ప్లాస్టిక్ నిషేదంలో భాగంగా పట్టణంలోని భావాని ప్లాస్టిక్, గంగ ప్లాస్టిక్, కేశవ్‌ప్లాస్టిక్, మెట్రో ప్లాస్టిక్, మొదలగు వాటిపై ఆకస్మిక మెరుపు దాడులు చేసి అపరాధ రుసుముగా రూ.60వేలు విధించారు. ఈ దాడులు నిరంతరం జరుగుతాయని, ఈరోజు వెళ్లిన షాపుకు రేపు కూడా వెళ్తామని హెచ్చరించారు. ఈ తనీఖీల్లో సెక్రెటరీ సంగం శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ గంగాధర్‌రెడ్డి, ఏసిపి శ్రీనివాసులు, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ ఆంజినేయులు, సచివాలయం సెక్రెటరీలు అందరూ కలిసి నిర్వహించారు.

# ప్రతిపక్షాలకు ఆందోళన చేసే హక్కు లేదా

## - అనంతపురం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి


అనంతపురం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

రుషికొండ తవ్వకాలు అక్రమ కట్టడాలు, దసపల్లా భూములు తదితర అంశాలపై తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమంను ఈప్రభుత్వం అడుగడుగునా అడ్డగించుతూ తెలుగు దేశం పార్టీ నాయకులను నిర్బంధించడాన్ని అనంతపురం నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి ఖండించారు. అలాగే ఈ ఆందోళన కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగళపూడి అనితను అరెస్టు చేసి రహస్య ప్రాంతానికి తరలించడాన్ని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనితకి ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యయ వహించాలన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజా స్వామ్యం ఉందా..? ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేసుకోవడం హక్కు లేదా, విశాఖపట్నంలో జరిగే భూ అక్రమా లు బయట పడతా యని ఉద్దేశంతో ఈ ప్రభుత్వం పోలీసుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమను అడ్డుకోవడం మూర్ఖత్వం. వెంటనే అరెస్టు చేసిన అనితని, తెలుగు దేశం పార్టీ నాయ కులను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మినీట్యాంకర్ల వద్ద తొలగించిన మోటార్లను వెంటనే అమర్చిండి

( మొదటి పేజీ తరువాయి )


ఈఓ సుధాకర్‌కు విన్నవిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

విన్నవించటంతో స్పందించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి మోటర్‌ను అమర్చారు. దీంతో నిరుపయోగంగా మారిన మినీట్యాంకర్ ద్వార నీరు సరఫరా అవుతుందని అడిగిన వెంటనే మోటర్‌ను అమర్చి నీటి సరఫరా పునరుద్దరణకు చర్యలు చేపట్టిన పెరుమాళ్ళ జీవానందరెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

**అధికారులు స్పందించని పక్షంలో తామే నీటి సమస్యను తీరుస్తాం**

గ్రామపంచాయతీలో అనేకచోట్ల మినీట్యాంకర్ల వద్ద మోటార్లను తొలగించటం కారణంగా త్రాగునీటికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదురొ్కంటున్నారని పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ప్రజల సమస్యలను పరిష్కరించటంలో అధికారులు అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాల కారణంగా అభివృద్ది ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిస్తాం.. పథకాలన్నీ నేరుగా ప్రజల ధరికి చేరుస్తామని ప్రభుత్వం ప్రకటిస్తోందని పథకాలు సంగతి దేవుడెరుగు కానీ ప్రజల సమస్య లను పరిష్కరించే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. అధికారులు స్పందించకపోతే పిజేఆర్ ట్రస్టు ద్వార త్రాగునీటిని సరపరా చేస్తూ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ టీసీ సభ్యురాలు దాసరి లక్ష్మీకాంతమ్మ, సభ్యులు ఆదిరెడ్డి, కత్రిమల మల్ల య్య, శ్రీరాములు, పాలాక్షిరెడ్డి, డాక్టర్ మక్బుల్, మారుతీరెడ్డి, లక్ష్మీకాం తరెడ్డి, రామలింగారెడ్డి, సుధాకర్, వేణుగోపాల్‌నాయుడు, హరీష్, నరేష్, టీస్టాల్ మున్నా, విజయభాస్కర్, అశోక్, విశ్వ, వెంకటేష్, శివ, రమేష్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా నుంచి నాగరిక ప్రపంచంలోకి

( మొదటి పేజీ తరువాయి ) చూడని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. మీరు నిజాయితీగా పని చేయండి. మీకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. ఇది వరకే డ్వాక్రాలో సభ్యులుగా మహిళలకు అదనపు రుణాలు అందించాం. కొత్తగా డ్వాక్రాలో చేరిన వారికి కొత్త రుణాలు మంజూరు చేశాం.

**సమాజంలో గౌరవం లేదు. ఆనంద్ ముట్టాల ఆత్మకూరు మండలం :** సారా అమ్మితే పోలీసులకు చెబితా అని నా కొడుకే అంటున్నాడు. ఈ వృత్తి వల్ల ఇంట్లో సమాజంలో ఎక్కడా గౌరవం లేదు. పోలీసులు వస్తే ఊర్లో ఉండలేని పిరిస్థితి. అడవిలో పాములు, తేళ్ల మధ్య బతకాల్సి వచ్చేది. డీఆర్ డిఏ పిడిలోన్లు ఇస్తుంది అంటే నమ్మలేదు. పోలీసులు ఉపాయం అనుకున్నా. తర్వాత అందరూ చెబుతుంటే అధికారులను కలిసి రూ. 50 వేలు రుణం పొందాను

**జైలు కెళ్లాల్సి వచ్చింది. సుంకమ్మ యాడికి**

నాటుసారా కేసులో రిమాండ్‌కు పంపితే 14 రోజులు జైల్లో ఉండాల్సి వచ్చింది. భర్తను సైతం పోగొట్టుకున్నా. ఈ వృత్తిలో ఉండి ఏం సంపా దించిందిలేదు. అధికారులు పోలీసులు మంచిగా ఉండమని చెప్పి రుణం అందించారు. ఇంకెప్పుడూ నాటు సారా జోలికి వెళ్లను.

**లబ్ధిదారుల వివరాలు :** మొత్తం లబ్దిదారులు : 141 మహిళలు : 41 పురుషులు : 99

**ఎంచుకున్న వృత్తి :** పాడి పశువుల పెంపకం- 104 మంది. గొర్రెలు, మేకలు పెంపకం -25 మంది పండ్లు కూరగాయలు విక్రయం -5 ఆటో-3 వ్యవసాయం- 2 హోటల్ కిరాణా -2రుణంగా అందించిన మొత్తం రూ. 57,77,000 క్యాష్ క్రెడిట లోన్, స్త్రీ నిధి, ఉన్నతి, ముద్ర వంటి పథకాల ద్వారా 141 మందికి రుణాలు అందించాం. రుణాలు తీసుకోవడానికి సిద్ధంగా లేకపోవడం , ఇతర కారణాల వల్ల మరో 100 మంది ఈ కార్యక్రమంలో భాగంగా నైపుణ్యం శిక్షణ అందించందుకు సిద్ధంగా ఉన్నాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేకు మహిళలకు వారి గ్రామాల్లోనే టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.